# ఆపాదమస్తకమూ ముత్యపు రేడువు శ్రీ వేంకటేశా! శ్రీనివాసా!

కొండలపైకి ఎలా నడిచివెళ్ళావో, ఒక కొండా రెండు కొండలా ఏడు కొండలను ఎకాఏకీన వెళ్ళిన కోనేటి రాయుడవు. పాలకడలిలో పద్మాలపై పాన్పు పరచుకుని పరుండినవాడవు. కొండ కొండకూ ఉన్న ఎన్ని రాళ్ళపై నడిచావో, ఏమో! పాదరక్షలు కూడా లేవు. సున్నితమైన పాదాలు, ఏ రాయి గుచ్చుకుని నొచ్చుకున్నావో ఏమో! ఈ కఠోర శిలా హృదయపు బాటట నీ పాదాలను ఎరుపెక్కించింది. నీ కాళ్ళు వత్తడానికి పద్మావతి వచ్చిన జాడ కూడా లేదు. ఒక్కసారి నీ పాద పద్మాలను స్పృరించి, మృదువుగా ఒత్తి నీ నొప్పిని తగ్గిస్తాను. ఇలాగైనా నా మానసిక శారీరక పాప ప్రక్షాళన చేసుకుంటాను. నువు తోడున్నావంటే ముజ్జగాలవారితోను మా ఆంధ్రదేశంలో ఉన్న వేంకటేశ్వరుడే ఆపదలమొక్కువాడు, ఆపద్బాంధవుడు. ఆయన కున్నన్ని నవరత్న స్వర్ణ ఖచితాభరణాలెవరికీ లేవు. శుక్రవారం అభిషేకానంతరం చూసారంటే మీ కళ్ళు జిగేల్మనిపోతాయ్. రాజులు, చక్రవర్తులు ఎనెన్ని ఆభరణాలను ధరింపచేసారో లెక్కలేదు. ఈ ముత్యాలతేడే 80 ఏండ్లు వయసు దాటినా, దృఢశక్తినిచ్చి వేదిక భాషను ఔపోసన పట్టి ప్రముఖాంధ్ర పాఠక దేవుళ్ళకందించే శక్తిని ప్రసాదిస్తున్నాడు. నా కళ్ళకు అనసూయాపరులే తక్క అసూయాపరులు కనిపించరు. శ్రీనివాసా! శ్రితజన పారిజాతా!






# ప్రముఖాంధ్ర

ప్రపంచ తెలుగుల మానస పత్రిక

మే 2013

సంపుటి : 19 (221) సంచిక : 5




## ఆత్మ ఒక్కటే సత్యం! ఐహిక జీవితమసత్యం!
## - పరమాత్మ అంతటా ఉన్నాడనేది భారతీయ హృదయం!!-

### ధర్మం తెలిసీ అధర్మ మార్గాన్నెన్నుకోవడంలోనే ఆపదలను కొని తెచ్చుకుంటున్నాం!!

జానామి ధర్మం నచమే ప్రవృత్తిః
జానామి అధర్మం నచమే నివృత్తిః
కేనామి దేవేనహృది స్థితేన
యధానియుక్తోస్మి తథా కరోమి॥

ధర్మమెరుగకకాదు; ధర్మమందు ప్రవృత్తిలేదు. అధర్మమని తెలిసి కూడా దాని యందు విజ్ఞుడై మొగ్గు చూపుతూన్నాడు. హృదయంలో నన్ను దైవమెలా ప్రేరేపిస్తున్నాడో అలాగే చేస్తున్నాను అంటూ సమర్థించుకున్నాడు దుర్యోధనుడు. శక్తివంతుడైన రావణుడు కూడా నవగ్రహాల దృష్టి తన మీద పడకుండా ఉండడానికి వారినందర్నీ పట్టి తన సింహాసనం క్రిందపెట్టి, అహంకారమూ, పరస్త్రీ మోహకారకంతో బంగారం వంటి లంకా నగరాన్ని, తన బల శక్తుల్నీ బలిపెట్టాడు. ఇహ ధర్మరాజు కంటికి అధర్మమంటేనే గిట్టదు. అలాటివాడు జూదమనే వ్యసనానికి దాసుడై రాజ్యమునూ, సతీసోదరులను సహితమూ పోగొట్టుకున్నాడు. పరంధాముడైన శ్రీకృష్ణ పరమాత్ముని కృప చేత తిరిగి వాటన్నిటినీ సంపాదించుకోగలిగాడు. ధర్మపాలన చేస్తాడు.

భారతీయుల పుణ్యకతమున వేదాలు పుట్టడం, భగవంతుడే ధరణిని సింహాసనంగా చేసుకుని రాజ్యపాలనం చేయడం వలన మన భూమి పుణ్యభూమిగా వరలింది. సత్యం, ధర్మం, శాంతి, ఏకపత్నీత్వం, మాతా, పితా, గురువుల పట్ల భక్తి, సోదరులూ, సహప్రాణుల పట్ల వాత్సల్యం, గోబ్రాహ్మణ హితాయిచ, అని ధర్మం ఆచరిస్తూ పంచభూతములను పూజిస్తూ, ధర్మపరిపాలనంలో నిత్యసంతోషులై ప్రజలు వర్ధిల్లుతూ వచ్చిన అవతార పురుషుల పుణ్యప్రదేశం మన భారతదేశం.

ప్రస్తుతం మన దేశంలో భారతీయమైన ఆ దైవభక్తి కొరవడింది. ప్రళయంతో జాతి పెళపెళా కూలిపోతుందని శాస్త్రకారులు భీతిల్లచేసారు. ప్రజలు భీతావహులయ్యారు. ఆ ప్రళయం రాలేదు. కాని భవిష్యత్తులో మన వారల భస్మాసుర హస్తాల కారణంగా దేశం భగ్గుమంటూ భస్మమయ్యే ప్రమాదం పొంచి వున్నది.

కొండలను పిండి చేస్తున్నారు. పాతాళం వరకూ బోరులు తవ్వుతున్నారు, భూ అంతరాళం వరకూ తవ్వి పునాదులు వేసి, ఆకాశంలోని సూర్యుడూ, చంద్రుడూ నక్షత్రాల గమనానికి అంతరాయం కలిగేంతటి ఆకాశ హర్మ్యాలను చుంబించే స్థాయిలో భవనాలను నిర్మిస్తున్నారు. ఆకాశ పుటంచుల్ని తాకే అంతస్థుల భవనాలు నిర్మిస్తూన్నప్పుడు, గాలి ఏలా వీస్తుందీ, వెల్తురెలా ప్రసరిస్తూందీ, నీరెలా లభిస్తుందీ యనే ఆలోచనం చేయడం లేదు.

**రామస్మరణం ముక్తికి సోపానం**

**దశావన పదార్థాయ ధర్మసంస్థాపనాయ చ**
**దానవానాం వినాశాయ దైత్యానాం విధనాయ చ**
**పరిత్రాణాయ సాధూనాం జాతో రాస్స్వయం హరిః**
**గృహాణార్ఘ్యం మయాదత్తం భ్రాతృభిస్సహితోనఘ॥**

అనే శ్లోకం చదువుతూ రాముల వారికి నమస్కరించండి.

పాతాళం వరకూ యంత్రములు నీరు తోడుతూ, పునాది రాళ్ళను దింపుతూన్నప్పుడు అక్కడుండే చరములైన విషనాగులూ, తేళ్ళూ మండ్రగబ్బలు జనవాసాల్లోకి వస్తున్నాయ్. అడవులను, కొండలను కొట్టి వేయడంతో క్రూర జంతువులు నిరాఘాటంగా జనారణ్యముల్లోకి వస్తున్నాయ్. నరుడు చేసే ఘాతుకమొకవైపు, టెర్రరిస్టులనే వారింకోవైపు జనవాసాలకు ప్రమాదంగా పరిణమిస్తున్నారు. వరదలూ, సముద్రపు పొంగులూ (వాటినే సునామీలంటున్నాం) అడ్డంకులు లేకుండా, వడివడిగా జనస్థావరప్రవేశం చేస్తూన్నాయ్. భూకంపనలు రేకిత్తిస్తున్నాయ్. భూతీరం సముద్రకోతకు గురియవుతూంది.

ఎంతటి జలప్రళయం, వరదలూ వచ్చినప్పటికినీ, జీవరాశుల దాహార్తికీ, పంటలు పండడానికిగానీ చెంబుడు నీళ్ళు లభించడం లేదు. దిక్కుమాలిన యాంత్రిక యుగం ఎందుకు వచ్చిందో తెలియదు గానీ, ఆయా పరిశ్రమల వెసులబాటు కోసం, నదీ తీరాలనూ, సముద్రతీరాలందునూ నిర్మించిన భారీ యంత్ర పరిశ్రమలు విడిచే కాలుష్య నీరుతో త్రాగు నీరు కరువైంది. జలజరాలు చనిపోతున్నాయ్. అన్నమును గానీ, నీటినీగానీ, గాలినిగానీ క్రయవిక్రయ విధానం చేయని భారతీయులు, ముఖ్యంగా ఆంధ్రులు త్రాగునీటిని సీసాల్లోనూ, పీపాల్లోనూ కొనుక్కొనే ప్రయాస పరిస్థితి వచ్చింది. పవిత్రమైన గంగ, యమున, గోదావరి, కృష్ణ, తుంగభద్ర, నర్మద, కావేరి, పెన్న ఆదిగాగల జీవనదుల్లో నీరేలేదు. గ్రామాల్లోని బావులు, చెరువుల నీరును చేపలూ, రొయ్యలూ పెంచ డానికి వినియోగిస్తున్నందున, నర, పశు, వరి సిరులకు, నీరు దక్కే అవకాశం లేదు. అధవా, లేశ మాత్రంగా లభించిన నీరును నోరున్న మా రాజులు జలకట్టడాలు కట్టివాడుకుంటున్నారు. చాలా నదులు ఉత్తరాదిన పుట్టడం వలన దక్షిణాది వారికి నీరు రాక గగ్గోలు పెడుతున్నారు.

నారూ, నోరూ, నాడుల గొంతెండి పోతున్నది. నారు దేవతాంశయైన గోవును మరచిపోయింది. నోరూ, నాడూ భగవత్ చింతనను మరచి పోయింది. ఆధ్యాత్మికతత్వాన్ని ఎప్పుడు విస్మరించామో, అప్పుడే ఆత్మ, అంతరాత్మ సంధానాన్ని విడిచిపెట్టింది. నేనే అనే ధీమా, ధైర్యాన్ని **'మేను'** పెంచుకున్నది. పునీతమైన జన మన రామభక్తి సామ్రాజ్యంలో ఉండే మనదేశం కామ వశమైంది. మన శరీరంలోని బొమికలు, రక్తమాంసాదులు కామరోగ పరమయ్యాయి. పాపాలను ప్రోది చేసుకుంటున్నాయ్. కోరి ఆపదలను తెచ్చుకుంటూన్న వారిని దేవుడే రక్షించాలి.



బుధజన విధేయుడు

*గోటేటి శ్రీరామారావు*


Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**



# ప్రజాస్వామ్య రాజ్యం ప్రభవిల్లాలంటే రామరాజ్యం ఆదర్శం కావాలి!

సంపదలు, ధర్మం, యశస్సు, కీర్తి, సౌందర్యం, జ్ఞానం, వైరాగ్యం, కృతజ్ఞత, మర్యాద - ఈ లక్షణాలు గలవాణ్ణి భగవానుడంటారు. ఇవన్నీ రామునిలో మూర్తీభవమై ఉన్నాయ్. కానీ ఆయన సామాన్యునిగానే వ్యవహరిస్తూ, అసామాన్యమైన జనానుకూలమైన ప్రజాపాలనం అందించారు. రామరాజ్యం వంటి ప్రజాస్వా(సౌ)మ్యరాజ్యం తీర్చిదిద్దాలన్న బాపూజీ వంటి పెద్దల కలలు **కలే** అయ్యాయి. ఎవరి వలన సృష్టి స్థితిలయాల కాలచక్రం తిరుగుతున్నదో, ఆ రాముడే సామాన్య మానవునిగా, మర్యాదరామునిగా, కృతజ్ఞత మూర్తీభవించిన పురుషునిగా మార్గదర్శనం చేసిన మన దేశంలో అన్ని ధర్మమార్గాలూ బంధించి, బంద్‌లు జరిపే మనుష్యులూపుట్టారనే ఆశ్చర్యం అంతరంగాన్ని పీడిస్తున్నది. రాజ్యపాలకులకు గానీ, ప్రతిపక్షాల వారికి గాని మంచి ఆలోచనం కలగాలి. బుద్ధిని మంచి విషయాలందు ప్రభవింపచేయాలి. అద్వితీయమైన, అందరినీ కలుపుకుని పోయే ఆలోచనలు, జనసంక్షేమకరంగా ఆచరణలో పెట్టాలి. ఆనాడు మనదేశం అద్భుతమైన అభివృద్ధిని సాధించకలుగుతుంది. ఆత్మపరిశీలనతో, అంతర్గత కౌశలంతో, ఆత్మారాముడైన పరంధాముణ్ణి సంస్మరిస్తూ, అనంత విశ్వజనులెల్లరూ సుఖసౌఖ్యాలను పొందగలరనే విశ్వాసము 'విజయ' ఉగాది వెనుకనే వచ్చు సీతారాముల కల్యాణ తలంబ్రాలు పడి అందరి తలరాతలను మారుస్తుందనీ, భూతలంలో శాన్తిసమైక్యతల ఉన్నతికి దోహదము కావాలని ఆశిస్తున్నాను.

**శ్రీరామ రక్షతుః**

శ్రీరాముడు, యోగవాశిష్ఠంలో వశిష్ఠమహర్షిని "గురూత్తమా! ఎముకలూ, మాంసం, చర్మం కూడిన ఈ శరీరము ఎవరి కారణంగా వచ్చింది? ఎక్కడ నుంచి వచ్చింది? దాని స్థితి ఏమిటి?" అని ప్రశ్నించాడు.

**అస్థి స్థూణం నవద్వారం రక్తమాంసలేపనామ్**
**శరీర సదనం రామ నకేన చిదితం కృతమ్!**

- ఓ రామా! ఎముకలు, రక్తమాంసాలతో బాటు నవరంధ్రము గల ఈ శారీరక గృహాన్ని ఎవరూ నిర్మించలేదు. వేల కొలదీ జన్మలెత్తుచూ ఈ అస్థి మాంసమయ దేహానికి **నేను** అనే భ్రాంతి ధృఢంగా యేర్పడి, వారి వారి పురాకృత కర్మలఫలంగా రక్త (దేహ) ధారులౌతున్నారు. గత జన్మలోని పాపపుణ్యాలు మూట కట్టుకుని కోరికలతో పుడుతున్నారు. ఇలా పుట్టిన ఐహిక జీవితం ఛాయామాత్రమనీ, ఒక్కొక్క క్షణం గడచిన కొద్దీ జీవనకాలము క్షయమవుతున్నదనీ ఊహించడం లేదు. **జాతస్యమరణం ధృవమ్** (పుట్టిన శరీర గిట్టడం తథ్యమని) అని తెలిసి, ఆత్మ సత్యమనీ, అందు పరమాత్మ ఉన్నాడనీ జీవుడు తలపడు. ఇది బేలతనమో, అ...మాయక తనమోగానీ పాండురంగ శతకకర్త చెప్పినట్లు :

**నీవు కరుణించినగాని నిన్ను గాంచ**
**నలవి కాదయ్య బహుజన్మములకు నైన**
**వేగకృపతోడ బ్రోవుమో వేద వేద్య**
**పరమకరుణాంతరంగ పాండురంగ।**

-అనిన చందముగ అంతరంగ రంగణ్ణి కొలిచేవారు లేదు. ఈనాడు మనిషే దేవునిగా, తనకన్నీ సాధ్యమనీ, తానే అన్నీ చేయగల సమర్థుడననీ తలుస్తున్నాడు.

భగవదవతారుడైన శ్రీరాముడలా తలచలేదు. **ఆత్మానాం మానుషం మన్యే రామం దశరథాత్మజం** నేను దశరథ మహారాజపుత్రుడైన, ఒక సాధారణ మనుష్యునిగా భావిస్తున్నాను అన్నాడు. శ్రీరాముడు, మనుష్యునిగా తన్ను తలచుకుంటూ "లక్ష్మణా! పూర్వజన్మలో అనేక పాపాలు చేసి ఉంటాను., అందుకే నాకు దుఃఖాలపై దుఃఖాలు సంభవిస్తున్నాయ్ అని అంటాడు. మానవుడననే మనుష్యభావం ఘట్టిగా ప్రకటిస్తాడు.

## అ ఆ ల పాట...

*బుజబుజరేకుల పిల్లలారా!*
*బుజ్జారేకుల పిల్లలారా*
*ఆ ఆ ఇ ఈ ఉ ఊల పాట విందామా!*
*ఊ కొట్టి వినుకొందామా?-*
*ఎన్ని నీతులున్నాయో వినరండీ!*
*ఎందరు మనవాళ్ళున్నారో తెలుసుకోండీ!*
*మమ్మీ డాడీ అనవద్దు*
*అమ్మా నాన్నే కమ్మటి ముద్దు!*
*అ ఆ లు దిద్దుదాము - అమ్మమాట విందాము...*
*ఇ ఈ లు చదువుదాము - ఈశ్వరుని కొలుద్దాము...*
*ఉ ఊ లు దిద్దుదాము - ఉమాదేవిని తలుద్దాము...*
*ఎ ఏ ఐ అంటూ అందరొక్కటై ఉందాము...*
*ఒ ఓ ఔ లు అంటూ ఓనమాలు దిద్దుతాము...*
*అం అః అంటూ కలిసి అందరం ఆడుదాము...*
*గురువుగారు చెప్పిన పాఠాలు చదువుదాము...*
*తాతగారు చెప్పిన నీతి కథలు విందాము...*
*అమ్మ మాట విందాము...*
*నాన్న చెప్పిన మంచి పనులు చేద్దాము...*
*అందరం కలిసి ఆనందంగా ఉంటే అదే బలం అదే అందము...*

భగవంతునికి భక్తునికి
అనుసంధానమైనది
AMBICA DURBAR BATHI
అంబికా దర్బార్‌బత్తి





# రామ దోర్బలోద్దామ రాక్షస విరామ జగన్నుత మునిధామా!

**రాముడు రావణ ప్రముఖ రాక్షస పక్షభేద సుత్రాముడు జానకీ హృదయ తామరస్ఫుటనోత్ర పద్మినీకాముడు దేవమౌనముని గణ కాంక్షితనాముడు, రక్షితామర సోముడు!**

**యావత్ స్థాస్యన్తి సరితశ్చ మహీతలే తావద్రామాయణ కథా లోకోఘప్రచరిష్యతి।**

**ఈ భూమండలగిరులు, తరులు, నదులు ఉన్నంత వరకూ రామాయణ కథ నిలిచి ఉంటుంది! ధర్మాన్ని ప్రేరేపిస్తుంది.**

వల్మీకోద్భవుడు రచించిన 'శ్రీరామాయణ ఇతిహాసం' భూమండలంలోని గిరులు, తరులు, నదులున్నంతవరకూ నిలిచి ఉంటుందని ఉద్ఘాటించారు పెద్దలు. అది వాల్మీకి నిశ్చల మనస్సు చెప్పినదే.

కానీ నేడు భూమిపై నున్న గిరులను, పడకొట్టేస్తున్నారు, తరులను కొట్టేస్తున్నారు, . నదుల్లోని నీరు ఎండిపోతున్నది. రామసేతును పడగొట్టాలనుకుంటున్నారు. రామ జన్మభూమిలో ఆలయం నిర్మించడానికి 'ససేమిరా' అంటున్నారు. ముస్లిములకు వత్తాసు పలుకుతున్నారు. రాముడు పుట్టినదేశం, రాముడు రాజ్యపాలన చేసిన దేశం ఎందరెందరో నవాబులు, పాదుషాలు, కబీర్ వంటి సాధువులు రాముణ్ణి దేవునిగా పూజించిన దేశం, భద్రాదిలోని సీతారాముల కళ్యాణంలో తలంబ్రాలు పోయడానికి ముత్యాలుపంపిపది గోల్కొండ సుల్తాను తానీషా! కృష్ణా జిల్లా పర్యటనం చేస్తూ, కూచిపూడి వెళ్ళి, కూచిపూడి భాగవతుల నృత్యాన్ని జూచి, హర్షపులకాంకితుడై కూచిపూడి అగ్రహారాన్ని నజరానాగా ఇచ్చింది తానీషా! మూల రాముణ్ణి కొలిచే రాఘవేంద్రుణ్ణి కొలిచి నది ఆదోని, ప్రాంతాలు పాలించిన పాదుషాలే! కరివెన బ్రాహ్మణుల ఖురాను పఠనాన్ని ఆలకించి, వారిని ఆదరించి, కరివెన అగ్రహారాన్ని కానుకగా యిచ్చినది ఓ ఢిల్లీ సుల్తానే! శ్రీరాముణ్ణి ఆరాధించిన వారూ, రామ భక్తే ముక్తికి సోపానమని వారూ ముస్లిములే! రాముని ఆదర్శమూ, రామరాజ్యపాలనమూ వారికి తెలిసినట్టు, హిందువులకు తెలియదు, తెలుసుకోవడానికి యిచ్ఛగించరు.

శ్రీరాముని భక్తితో సర్వస్వమూ త్యాగము చేసి, మేనమామ లిప్పించిన తహశీల్దారు ఉద్యోగమును త్రికరణ శుద్ధిగా చేస్తూ, భద్రగిరిలో వెలసిన శ్రీ సీతారామలక్ష్మణుల విగ్రహములు ఎండకూ, వానకూ గురియవుతున్నాయనెడి బాధతో, అంకిత భక్తితో, పన్నుల రూపమున వచ్చిన సర్కారు సొమ్ముతో ఆలయనిర్మాణము నద్భుతముగా నిర్మించి, స్వయంభువులైన ఆ విగ్రహములకు రత్న, వైఢూర్య, మరకత, మాణిక్యాలను పొదిగిన బంగారు నగలను చేయించి, ఆ దివ్యసుందర విగ్రహాలకు అలంకరించి మురిసిపోయిన ఆ కంచర్ల గోపన్న చరితమూ, ఆయన సంకీర్తనమూ వింటూన్నపు డెంతటి ఆనందం కలుగుతుందో, మేను యెలా పులకరించిపోతుందో, ఎందరు ముస్లిములకెరుక? ఆయనను చూచి ముస్లిములు రామభక్తిని పులకరించి పోయారానాడు.

**శ్రీరామ చారుతులసీ దళదామ శమక్షమాదిశృం**
**గార గుణాభిరామ, త్రిజగన్నుత శౌర్యరమాలలామ-దు**
**ర్వారక బంధరాక్షసవి-రామ జగజ్జన కల్మషోర్ణవో**
**త్తారకనామ! భద్రగిరి! దాశరథీ! కరుణాపయోనిధీ**

–ఇక్ష్వాకు కుల తిలకుడైన రఘుమహారాజు వంశమున పుట్టి, సొగసైన తులసీదళముల మాల ధరించి, శాంతి క్షమలనెడి ఇంపైన గుణములతో భాసిల్లుచూ, ముల్లోకములు పొగడదగిన పరాక్రమాలక్ష్మి ఆభరణముగా గల్గి, వారింపనలవికాని కబంధుడను రాక్షసుణ్ణి వధించి, ముజ్జగములందలి మనుజుల యొక్క పాపములను సాగరములను దాటింపశక్తిగల పేర్మివై, దయాసాగరురూపుడవై, భద్రాచలమనెడి కొండపై, కొండంత దేవునిగా వెలసిన దశరథ మహారాజు కుమారుడవైన రామారఘురామా! నీవు అపారకరుణా నిధుడవు అంటాడు రామదాసు.

**హాలికునకున్ హలాగ్రమున నర్థము సేకరు భంగి దప్పిచే**
**నలమట జెందువానికి సురాపగలో జలమబ్బినట్లు దు**
**ర్మలిన మనో వికారియగు మర్త్యుని నన్నొడ గూర్చి నీపయిన్**
**దలపు ఘటింప జేసితివి దాశరథీ కరుణాపయోనిధీ!**

–రామా! రైతునకు నాగేటి చివరిభాగమున అనుకోని విధముగా ధనము లభించునట్లు (జనకమహారాజు నాగేటి చాల దున్నుతున్నప్పుడు సిరి అంశగల శ్రీమహాలక్ష్మి సీతగా లభించినది), దప్పిక గొన్నవానికి గంగాజలము లభించనట్లు, చెడుబుద్ధి యుతుడైన (సర్కారు ధనమును అనుమతిలేకుండా ఆలయనిర్మాణము వాడుట చెడుతనమే కదా) నన్ను చక్కజేసి (జైలు నుండి విడిపించి) నా దొంగబుద్ధికి నీవు బాధ్యుడవై, అప్పు తీర్చి, నన్ను ధన్యుణ్ణి చేసిన దశరథరామా, నీ వెంత కరుణాంతరంగుడవయ్యా–అంటూ రామదాసు తన సర్వాంగాంకిత భావ భక్తిని వెల్లడించాడు.

**శ్రీరాముని దయచేతను నారూఢిగ సకల జనులు నౌరాయనగా**
**ధారాళమైన నీతులు నోరూరంగ జవులపుట్ట నుడివెద సుమతీ।**

*(తరువాయి 7వ పేజీలో)*

SOUTHERN TRAVELS™
happy holidaying...
SOUTHERN TRAVELS PVT.LTD.
(Recognised by Ministry of Tourism, Govt. of India) Since 1970
18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi - 05.
Tel. : 011-4353 2800 (100 Lines), 2875 3466
Fax : 011-2875 7308, 4250 2090
e-mail : info@southerntravels.in
Winners of National Award as "The Best Domestic Tour Operator"
2 Times in a row securing 1st Position in India from the Ministry of Tourisim, Govt. of India
Book online through www.southerntravels.com
Our Tour Packages, Hotels in India & Domestic / Flight Tickets
Chennai : 044-2538 5253 Mumbai : 022 - 2501 0027
Vijayawada : 0866 - 257 6624 Vizag : 0891 - 274 5565
Bangalore : 080 - 2226 2633, Hyderabad : 040 - 2331 8866

క్రొత్త ఢిల్లీలో ఆంధ్రా హోటల్ HOTEL SOUTHERN
ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ
HOTEL SOUTHERN™
style. comfort. enjoy.
ఆధునిక ప్రయాణ సౌకర్యాలతో, ఉత్తర భారత యాత్రలు నిర్వహిస్తూ ప్రతితెలుగింటా సుపరిచితమైన సదరన్ ట్రావెల్స్ వారి అనుబంధ సంస్థ "HOTEL SOUTHERN, Karol Bagh, New Delhi లోని ప్రముఖ వ్యాపార కూడలిలో, అధునాతన సౌకర్యములతో నిర్మింపబడి, 100 రూములు, Business Centre, విజయవాడ / అమరావతి రెస్టారెంట్లు గల హోటల్ సదరన్‌లో విడిది చేయగలరు.
Free pick up from Nizamuddin / New Delhi Railway Stations and Domestic Airport




రామసేతును జాతీయ కట్టడంగా ప్రకటించవచ్చా అని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం సరికొత్త వివాదానికి తెర లేపింది. రామసేతు అనేది స్వయంగా శ్రీరాముడు నిర్మించిన వారధి అని కోట్లాది హిందువులు విశ్వసిస్తున్నారు. అది ప్రకృతిసిద్ధంగా ఏర్పడిందేనని నాసా శాస్త్రవేత్తలు కూడా అంటున్నారు. గతంలో కేంద్రం ఈ అంశంపై తన వైఖరి తెలియజేస్తూ 'రాముడు మిథ్య, సేతువు మిథ్య తరహాలో సమాధానం యివ్వడం హిందూ సమాజంలో ఆగ్రహావేశాలను పెంచింది. దాంతో అప్పట్లో కేంద్రం నాలిక కరచుకొని తన వైఖరిని సవరించుకుంది. ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయలేదు. రామసేతుకు గండి కొట్టి ఆ మార్గాన్ని లోతుగా చేసి భారీ నౌకలు తిరిగేందుకు వీలుగా మార్చాలన్న ప్రతిపాదన ఇంకా పోలేదు. హిందూ సంఘాలు ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నాయ్. కొందరు నౌకా మార్గం ఏర్పాటుకే మొగ్గు చూపుతున్నారు. రామసేతును జాతీయ కట్టడంగా ప్రకటించాలని అన్నాడీఎంకే కోరుతోంది. ఒకవైపు హిందూ సమాజం, మరోవైపున డీఎంకె అండ... రెండూ కేంద్రానికి ముఖ్యమే కావడంతో అడకత్తెరతో పోకచెక్క మాదిరిగా మారిపోయింది. ఇటీవల ఈ అంశంపై దుమారం చెలరేగుతూనే ఉన్నది.

భారత్–శ్రీలంక దేశాల మధ్య రామేశ్వరం, శ్రీలంక దీవిని కలుపుతూ ఏర్పడిన ప్రకృతిసిద్ధమైన సేతువు లాంటి ఆకారం రామసేతు. దీనినే 'అడమ్స్ బ్రిడ్జి' అని కూడా అంటారు. ఇది పాక్ జలసంధిలో ఉన్నది. ఆంగ్లంలో ఈవిధమైన సేతువులను 'షోల్స్' లేక 'సాండ్ బార్స్' అని అంటారు. రామసేతుకు గండి కొట్టి ఆమార్గాన్ని మరింత లోతుగా చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ సంకల్పం. అందుకోసమే సేతు సముద్రం షిప్ కెనాల్ ప్రాజెక్టును చేపట్టారు.

**ఎందుకీ షిప్ కెనాల్**

భారత్, శ్రీలంకల మధ్య ఉన్న సముద్రజలాల్లో భారీ నౌకలు పయనించలేవు. కారణం అక్కడ అంతా లోతు తక్కువగా ఉండడమే. ఆ లోతు పెంచితే భారీ నౌకలు ఈ రెండు దేశాల మధ్య సంచరించే అవకాశం ఉంది. ప్రస్తుతం భారత్ తీరానికి వచ్చే విదేశీ నౌకలు శ్రీలంకను చుట్టి వస్తున్నాయి. ●

*Compliments from*
**Sri Krishna Bhat**
**When you come to Holy Pilgrimage Centre Tirupati & Tirumala**
**WOOD SIDE ANNEXE**
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.
**WOODSIDE**
Ring Road, Tirumala. Ph : 517504
**HOTEL WOODSIDE**
E.Car Street, Tirupathi. Ph : 2284464

*(6వ పేజీ తరువాయి)*

–మంచి బుద్ధిని కలిగినవాడా! శ్రీరాముని యొక్క చలువచే అందరు జనులూ నిశ్చయముగా సెబాస్ అనునట్లు నిర్మలముగా స్మరిస్తూ నోటి నుండీ నీరూరినట్లు (లాలజలముప్విళ్ళూరుతుంది) రసముల పుట్టగా నీతులను అందరికీ బోధిస్తానయా– అని సుమతి శతకకర్త బద్దెన సుమతిశతకంలోని తొలి పద్యానికి శ్రీకరుడైన శ్రీరామ చంద్రుని దయను ప్రస్తావించాడంటే ఆ శ్రీరాముడెంత ఉన్నత ఆదర్శములు కలవాడు, నీతిమంతుడో మనకు అర్థమై పోతూన్నది.

శ్రీరామ కథా సుధారసాన్ని తరిచి తరిచి చదివినా, శ్రవణం చేసినా తరగని, తనివి తీరని, నీతిధర్మ న్యాయమార్గములు సుగోచరమవుతాయ్. కృతజ్ఞతకూ, మర్యాదకూ, వాగ్విభవానికీ, వాగ్ధాన నెరవేర్పుకూ, స్నేహబంధానికీ, వైరినాశనమునకూ వెన్నుదన్నైన వాడు. వెన్నవంటి మనసు, కన్నతల్లి వంటి ప్రేమ, మాతృపితృభక్తీ, భాతృవాత్యల్యం, గురుభక్తీ కలవాడు, ఒకేమాట, ఒకేభార్య, ఒకే బాణం పై గురికలవాడు. బాణం ఎక్కుపెట్టాడా బ్రహ్మాదులెదురు నిలిచినా ఉపసంహరించుకోడు. యధారాజా తథా ప్రజా! అన్నట్లు మనుషులే కాదు పశుపక్ష్యాదులు కూడా ధర్మాన్ని పాటించేయడానికి జటాయువు పక్షినే సోదాహరణంగా చెప్పుకోవాలి. సీతను రావణాసురుడు ఎత్తుకుని పోతున్నపుడు, ఆమె ఆక్రందనమును విని వృద్ధాప్యంలో ఉన్న జటాయువు పక్షి రావణనిపై బడి, శరీరమంతా గోళ్ళతో ముక్కుతో రక్కి రక్తసిక్తుణ్ణి కావిస్తూ పోరాడింది. రావణునిని ఖడ్గానికి తన రెక్కలు తెగిననూ ధైర్యం విడనాడలేదు. అలాటి ధర్మము మూర్తీభవించిన భారతదేశంలో స్త్రీలపై జరిగే అత్యాచారాలను చేస్తూ, చూస్తున్న యువతను చూచి ఏమనాలో తెలియడం లేదు. అందుకే 'శ్రీరామరక్షతు' అనుకోవాల్సి వస్తున్నది. ●

# అమ్మా! నీ చూడ్కులే అమృతధారలు!

## – ఒక్కసారి జిల్లెలమూడిలో, మరొక్కసారి మద్రాసులో నీ స్పృశింపు సొంపుల అమృతవాక్కులిప్పటికినీ వీనుల విందొనరిస్తునాయమ్మా! –

అష్ట మహాలక్షులకు ప్రతిరూపవు. నిరతాన్న ప్రసాదివైన అన్నపూర్ణమ్మవు. శ్రీ లలితాదేవి చరణారవిందముల నాశ్రయించే భక్తులనే విధంగా ఆదుకుంటుందో, అలాటి ఆపద్ధర్మ వర్ధినివి. నీవు మమ్ము భక్తులంటే ఒప్పవుగా; బిడ్వలంటేనే ఒప్పెదవు. ఆకలిగొన్న ప్రాణి 'అమ్మే' అంటుంది. ఆ ఆకలిగొన్న బిడ్డల నెటింగి, నీవద్దకు రప్పించుకొనే శక్తి, ఆసక్తి, అనురక్తి నీకే ఉన్నది. ఎక్కడి మద్రాసు, ఎక్కడి జిల్లెలమూడి. మా దంపతులను రప్పించుకుని, 'అమ్మ' ప్రేమను అమృత ధారగా వర్షించిన ఆనాటి రోజును ఏనాటికినీ మరువకుండా చేసావు – అంటే అది నీ శక్తేనమ్మా! మరల చూడాలనుకున్న ప్పుడు మద్రాసు వచ్చి మా కోర్కెను ఫలింప చేసావు!

కోరినవారికీ, కోరకున్నవారికీ కడుపులోని ఆలోచనలూ ఆకలిని కనిపెట్టే అమ్మవు నీవే! **అమ్మవు నీవే ఆదిజగాలకంటూ లక్షాలాదిమంది బిడ్డలు,** జాతి, కుల ప్రాంత భేదము లేకుండా భుజించారంటే సామాన్యమా తల్లీ. కాశీ అన్నపూర్ణమ్మ కూడా ఇంతటి బృహత్సంతర్పణం చేసిన జాడ ఎరుగనమ్మా! ఆరోజును ఈరోజూ తలచుకుని యిప్పటివారికి వివరిస్తూన్నప్పుడు కలయా యని అడుగుతున్నారు. కళ్ళముందు జరిగిన అద్భుత నిణ్ను తలచుకున్నప్పుడు యెలా అవుతుంది?

శ్రీ మాతా శ్రీ మహారాజ్ఞీ శ్రీ మత్సింహాసనేశ్వరీ అని లలితా మహాదేవి స్తోత్రం స్ఫురణకు వస్తుందమ్మా. ఆత్మతత్వాన్నీ ఆత్మసాయుజ్యాన్నీ కల్గిస్తూ, అపార దివ్య శక్తి కలిగిన ఆ లలితామతల్లి జ్ఞాపకమవు చేస్తున్నా

**అరుణాం కరుణాంతరంగతాక్షీం**
**ధృత పాశుంకుర పుష్పబాణ చాపామ్**
**ఆదిమాదిరావృతాం మయూఖ**
**రహమిత్వే విభావయే మహీశమ్!**

– ఆ లలితా దేవినే మదిలో తలచి ఆనాటి అన్న బ్రహ్మోత్సవ విశేషాన్ని ఇప్పటి వారికి తెలియచెప్పాలనే కుతూహలం మరల కలిగిందమ్మా.

ఇది ఇప్పటికి నాలుగు దశాబ్దాల క్రితం 1973 సం॥ము జిల్లెలమూడిలో జరిగిన వాస్తవ దృశ్యం. ఆకాశమంత పందిళ్ళు వేసారు. యావద్భూమిపై ఆకులు పరిచినట్లు లక్ష ఆకుల్ను పరిచారు. లక్షమందికి వంట వండి పంచభక్ష్య పరమాన్నంతో కుక్షి నింపమన్నావ్ కదాయని లక్షలమందికి వంట ఎలా చేసారో అనుకున్నప్పుడు నాకే ఆశ్చర్యం కలిగింది. జిల్లెలమూడి చిన్న కుగ్రామం. ఈ వార్త తెలిసినవారు ఒకరోజు ముందు నుంచీ జిల్లెలమూడి చేరుకుంటున్నారు. భూమిపై వేసిన పందిళ్ళు చూస్తూంటే ఆకాశరాజు పద్మావతీ శ్రీనివాసుల కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు చేసి ఉండడేమో! అంతమంది వచ్చి ఉండరనుకుంటాను. దానికే ఆయన కుబేరునికి అప్పులపాలై, ఇప్పటికీ వడ్డీని మాత్రమే తీరుస్తున్నాడంటున్నారు. ఎవరు ఏంవి తెచ్చారో తెలియదు కానీ, వచ్చే జనాన్ని భోజనాన్ని కూర్చున్న జనాన్ని



చూచి భయం కలిగింది. అమ్మ భయపడకండి. నేనొచ్చి పంక్తుల మధ్య నిలుచుంటాను అన్నది. వాళ్ళు గుండిగల్లోని అన్న ప్రసాదాన్ని, పప్పు కూరలు, పులుసు పళ్లెములతో దోచినట్లు తీసుకుని వడ్డిస్తున్నారు. భూమి ఈనినట్టు (భో)జన ప్రవాహం పెరిగిపోతూన్నది. బాపట్ల నుంచి బియ్యం, పప్పులు, కూరగాయలు, పెరుగు తెప్పించాలాయని వడ్డించేవారు సంశయమొందుతున్నారు. అది జూచిన అమ్మ ఒక నవ్వు నవ్వింది. గుండిగలోని అన్నం, గంగాళముల్లోని కూరలు పులుసులు తోడినకొద్దీ బావుల్లో నీరు పెరిగినట్టుగ అన్నపు, కూర రాశులు పెరుగుతూనే ఉన్నాయ్. వశిష్ఠుడు విశ్వామిత్రుడు రాజుగా ఉన్నప్పుడు లక్షలాది సిబ్బంది భోజనానికి వచ్చినప్పుడు, కామధేనువు నుంచీ అక్షయముగా ఆహార పదార్థములు వచ్చిన గాథ పునస్మరణమైంది. మరి అమ్మ వద్ద కామధేనువు లేదే! అందరికీ పెట్టమంటూనే అన్నది. కంగారుపడకండి అని ధైర్య వచనములు పలికింది. ఈరోజే ఇంతమందికీ భోజనం పెట్టి ఉన్నదంతా ఊడ్చి పెట్టుకుంటే రేపట్నుంచీ యెలా నడుస్తుందనీ భయపడుతున్నారు. కోట్లు ఆస్తి ఉన్ననూ సాధ్యం కాదు అని అనుకుంటూన్న మాటలు అమ్మ చెవులకు సోకాయ్. ఆ ఆలోచనే అనవసరం. ఏఏ సమయానికి ఏవేంవి కావాలో అవే వస్తూంటాయన్నది.

రమణ మహర్షి జీవించి ఉన్న కాలంలో ఇదే ఉదంతం ఎదురైంది. వంటింట్లో వాళ్ళు గుసగుసలాడుకుంటున్నారు. రేపటి భోజనాన్ని తయారుచెయ్యడానికి బియ్యం లేవు. కూరలు లేవు. చివరకు వడ్డించేందుకు అరిటాకులు కూడా లేవు అనుకుంటూండగా మహర్షి విని, రేపటి కోసం ఇప్పుడెందుకు విచారం. ఆయా సమయాలకు కావాల్సిన వస్తువులు అప్పుడే వస్తాయన్నారు. ఏంవి వస్తాయి, ఎక్కణ్ణుంచి వస్తాయ్. మరునాడు కత్తిపీట వేసుకుని కాయగూరలు తరగడానికి మహర్షి కూర్చున్నారు. (వంటింట్లో కూర్చుని కూరలు కూడా తరిగేవారు) అలా ఆయన కూర్చోవడంలో గుసగుసలు మరీ పెద్దగా వినిపించేట్టు అంటున్న సమయంలో బయట ఓ ఎడ్లబండి వచ్చిన చప్పుడయింది. ఆ బండిలోంచి ఇద్దరు చకచకా బియ్యపు బస్తాలు, కాయగూరలు, పప్పులూ, విస్తరాకులను దింపుతూన్నప్పుడు అంతవరకూ గుసగుసలాడిన ఆశ్రయ వాసుల నోళ్ళకు తాళం వేసినట్లయింది. దైవాంశ సంభూతులూ, నిష్కామ యోగుల విషయంలో ఇలాంటి సంఘటనలు జరుగుతూంటాయి. ఇప్పుడలాటి నిష్కామ యోగులే లేరు. అమ్మవంటివారు భౌతిరంగా లేరు, అసలు లేరు. కానీ నా మనస్సులో ఆనాటి 'అమ్మ' ఉన్నది. ఆ నమ్మకమే జీవింపచేస్తున్నది.

### తొలుత తల్లికి తెలుపుదాం

నేతి శివరామశర్మగారు నేతి మిఠాయిలా నోటిని తీపి కావించే నాలుగు పద్యాలతో 'అమ్మ'కు సమర్పించిన ప్రాంజలి తలుద్దాం. 'అమ్మ' అంటే నాకెంత వాత్సల్యమో శివరామశర్మ గారన్నా నాకంత వాత్సల్యమే! 'అమ్మ' సూక్తులను వారు బాగా ఆకళింపు చేసుకొన్నారు. అమ్మ ప్రసాదించిన అన్నము నేను తిన్నాను. వస్త్రములు ధరించాను. నా శ్రీమతి సత్యవతి కూడా వచ్చి, అన్నప్రసాదం తిని, అమ్మ యిచ్చిన చీర కట్టి ధన్యత చెందింది. శ్రీ శర్మగారి స్తుతి మరింత సొంపుగా ఉన్నది.

**శ్రీలనొసగెడి లక్ష్మివోసేమమొసగు**
**గిరిజవో లేక బ్రాహ్మివో గీడు దొలగి**
**సేమమున మనగ్రోచెడు శివుడవేమొ**
**బ్రహ్మవో లేక విష్ణువో పడతి నీవు!**
**నీవే కవితా శక్తివి**
**నీవే నా భావమందు నిల్చి రచించన్**
**రావే! నేనొకమందుడ**
**నీవే నీ అండ నాకు నిమ్మహి జననీ**
**ఇమ్మహిని నిన్ను నమ్మిన**
**వమ్మన్నది ఎట్టులుండు వనరుహనయనా!**
**అమ్మవు సత్కృపతనయుని**
**నెమ్మనమునసుండుమమ్మ నీరజనేత్రీ**
**నేర్పుము పద్దెములల్లగ**
**తీర్పుము నను కవిగదిద్ది దీవించియు చే**
**కూర్పుము నీ పద ధ్యానము**
**ఆర్పుము తాపాగ్ని జనని ఆర్తుడనమ్మా!**



# శ్రీ భగవద్గీతా మకరందం!

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు



83

## పదమూడవ అధ్యాయము - క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగము

'సవికారమ్' అని చెప్పబడుట వలన ఈ దృశ్యమంతయు (క్షేత్రము) వికారములకు లోనైనదియనియు, దృక్స్వరూపుడగు క్షేత్రజ్ఞుడొక్కడే నిర్వికారుడనియు తాత్పర్యము. ఈ క్షేత్రము నందు 'సుఖమ్' అనునది కూడ చేర్చబడి యుండుటచే, అట్టి దృశ్య సౌఖ్యమునకై అఱ్ఱులు చాచక నిర్వికార ఆత్మసుఖమునకై యత్నించవలెను.

'దృశ్యము' క్షేత్రము అనగా సామాన్యముగ ఈ దేహము, ఈ కానుపించు ప్రపంచము అని మాత్రము జనులు తలంచుదురు. కాని వాస్తవముగ సూక్ష్మపంచ భూములు, మనస్సు, బుద్ధి, మూలప్రకృతి కూడ దృశ్యమే (క్షేత్రము) యని ఇచట స్పష్టముగ చెప్పబడినది. కాబట్టి విజ్ఞుడగువాడు తాను దృక్ - వస్తువగు ఆత్మయే యని తలంచి ఈ దేహాది దృశ్యమును, మనస్సును, బుద్ధిని, కామాది బుద్ధివృత్తులను గూడ తనకంటె వేఱుగ జూచుచు వానితో తాదాత్మ్యము నొందక, క్రమముగ వానిని జయించి ఆత్మస్వరూపమున నిలుకడను సంపాదించవలెను.

భగవానుడు కావించిన క్షేత్రము యొక్క ఈ వివరణము ఆత్మానాత్మవిచారణా పరునకు మిక్కిలి ఉపకరించును. ఏలయనిన, సాధకునకు తననుండి దేనిని వేఱుపఱచవలెనో దీనియందు స్పష్టటముగ చెప్పివేయబడినది. ప్రపంచమునే కాక, దేహమునేకాక, మనస్సునుగూడ తననుండి వేఱుపఱచవలెనను (లేక, వేఱుగా చూడవలెనను) మహోన్నతమగు అభ్యాసము దీనివలన సిద్ధించుచున్నది.

**8. అమానిత్వమదమ్భిత్వమహింసా క్షాన్తిరార్జనమ్**
**ఆచార్యోపాసనం శౌచం స్థైర్యమాత్మవినిగ్రహః**
**9. ఇన్ద్రియార్థేషు వైరాగ్యమనహంకార ఏవ చ**
**జన్మ మృత్యుజరావ్యాధిదుఃఖదోషానుదర్శనమ్**
**10. ఆసక్తి రనభిష్వఙ్గః పుత్రదారగృహాదిషు**
**నిత్యం చ సమచిత్తత్వమిష్టానిష్టోపపత్తిషు.**
**11. మయి చానన్యయోగేన భక్తిరవ్యభిచారిణీ**
**వివిక్తదేశ సేవిత్వమ రతిర్జనసంసది.**
**12. అధ్యాత్మజ్ఞాననిత్యత్వం తత్త్వజ్ఞానార్థదర్శనమ్**
**ఏతజ్జ్ఞా నమితి ప్రోక్తమజ్ఞానం యదతోన్యథా.**

**వ్యాఖ్య:** ఈ అధ్యాయమునందు జ్ఞానము, జ్ఞేయము అని రెండు చెప్పబడుచున్నవి. జ్ఞానము, 'సాధన', జ్ఞేయము 'సాధ్యము'. పరమాత్మయను లక్ష్యమును జేరుటకు వలసిన నైతిక, ఆధ్యాత్మిక సంపత్తియే జ్ఞానమని యిచట పేర్కొనబడినది. అట్టి జ్ఞానమునందారితేరనిచో జ్ఞేయవస్తువగు పరమాత్మ నెవరును బొందజాలరు. అద్దము నిర్మలముగా నుండినచో మాత్రమే వస్తువు దానియందు చక్కగ ప్రతిబింబించును. మాలిన్యముతో గూడియుండినచో కాదు. అట్లే పెక్కు సుగుణములచే విరాజిల్లుచు చిత్తమెపుడు అత్యంత నిర్మలముగానుండునో, అప్పుడు అధిష్ఠానమగు ఆత్మ దానియందు బాగుగ వ్యక్తము కాగలదు. కాబట్టి సాధకుము ముఖ్యముగ ఈ జ్ఞాన గుణములను అభ్యసించుటయందే మొట్టమొదట తన దృష్టిని కేంద్రీకరించవలసి యుండును. జ్ఞానసహాయముచే జ్ఞేయము దానంతటనదియే సంప్రాప్తించగలదు. కనుకనే గీతయం దనేకచోట్ల భగవాను డీజ్ఞానగుణములను ఎక్కువగ ప్రోత్సహించుచు వచ్చిరి. ఇచ్చోట ఇఱువది సుగుణములు పేర్కొనబడినవి. సాధకుడు ఒక్కొక్కదానిని బాగుగ నభ్యసించుచు క్రమముగ వానినన్నింటిని తన స్వరూపమున మిళితము చేసికొనవలయును.

'ఆచార్యోపాసనమ్' - గురుసేవ తప్పక చేయవలెనని భగవానుడు నుడుపుచున్నాడు. ఏలయనిన దైవానుగ్రహము, గుర్వానుగ్రహము అను నీ రెండును లేనిచో మోక్షమార్గమున జనుట కష్టతరము. వారల అనుగ్రహము సాధకుని పురోభివృద్ధికి గొప్ప సహాయకారిగా నుండగలదు.

'శౌచమ్' - శుచిత్వమునకు గీతాచార్యులు ఎక్కువ ప్రాముఖ్యత నొసంగు చున్నారు (అనపేక్షశ్శుచిర్దక్షః (12-16), బాహ్యాభ్యంతర శౌచము ముముక్షువుల కత్యావశ్యకము. బయట గల మురికి, లోపల (చిత్తమున) గల మురికి రెండింటిని బాగుగ కడిగివేయవలెను.

'స్థైర్యము' - భగవన్మార్గమున చంచలత్వము పనికిరాదు. స్థిరమైన నిర్ణయములు గలిగి వానిని చక్కగా అమలుపఱచవలెను. ప్రపంచ దృష్టిగలవారి వాక్యములను విని దైవమందు, ధర్మమందు, పరమార్థ నిలయములందు విశ్వాసమును సడలించరాదు.

'ఆత్మవినిగ్రహః' - ఇచట 'ఆత్మ' అనగా మనస్సు, ఇంద్రియములు అని అర్థము. మనో నిగ్రహము, ఇంద్రియ నిగ్రహము తప్పక సంపాదించవలెను. 'నిగ్రహము' అని చెప్పక, వినిగ్రహము అని చెప్పుటచే ఇంద్రియమనంబులను పరిపూర్ణముగ నిగ్రహించవలెనని భావము. ఏలయనని, స్వల్ప నిగ్రహాదులను బలవత్తరమగు మాయ ఎప్పుడైనా పడగొట్టవచ్చును.

'ఇన్ద్రియార్థేషువైరాగ్యమ్' - ఆత్మ సాక్షాత్కారమునకు వైరాగ్యము చాలా అవసరము. మనస్సు శబ్దాది విషయములపైకి పరిగిడుచున్నదో ధ్యానమందు ఏకాగ్రత కుదరదు. కాబట్టి దృశ్యభోగముల నుండి మనస్సును అంతర్ముఖముగ మఱలించుటకై సాధకుడు వైరాగ్యమును తప్పక ఆశ్రయించవలెను.

'జన్మమృత్యు జరావ్యాధి దుఃఖ దోషానుదర్శనమ్' - సామాన్యముగ జనులు వార్ధక్య మరణాదులందు దుఃఖమును, దోషమును గాంచుదురు. కాని 'జన్మ' (పుట్టుక) యందుకాదు. ఎవరైనా పుట్టినచో సంబరపడుదురే కాని దుఃఖింపరు. కాని భగవానుడు పుట్టుకయందును దోషమునే, అనర్థమునే చూడవలెనని చెప్పు చున్నారు. ఏలయనిన పుట్టుకవలననే తక్కిన జరావ్యాధులన్నియు ఏర్పడుచున్నవి. కావున జనన మరణ వార్ధక్యాదులందుగల దోషములను మాటిమాటికి చింతన చేయుట ముముక్షువు యొక్క పరమ ధర్మము. అట్లు చింతన చేసి వానినుండి తప్పించుకొనుటకై ఆత్మజ్ఞానమును బడయుటకు యత్నింపవలెను. 'దర్శనమ్' అని చెప్పక 'అనుదర్శనమ్' అని చెప్పుటవలన ఆయా దోషములను మఱల మఱల విచారించుచుండవలెనని, దానిచే వైరాగ్యము, ముముక్షుత్వము తీవ్రముగ ఏర్పడ గలవని భావము. కాబట్టి ఈ సాధణ ముముక్షువులకు అత్యాంతవశ్యకమని గుర్తుంచవలయును.

*(తరువాయి వచ్చే సంచికలో)*

SRI RAJARAJESWARI JEWELLERY
The Oldest Jewellery Shop in Pondy Bazaar
81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653
*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*

# యజ్ఞం ద్వారా దేవతానుగ్రహం పొందాలి.



యజ్ఞంలో సమర్పించే వివిధ రకాల సమిధలు, ఆవునెయ్యి కలగలసిన ధూపం ఆరోగ్యానికి ఎంతో మంచిది. అది ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని ఇస్తుంది. శారీరక, మానసిక మాలిన్యాలను తొలగించి, వాతావరణాన్ని, ఆధ్యాత్మికంగా, ఆహ్లాదకరంగా మారుస్తుంది. రుత్విక్కులు వేదమంత్రాలు పఠిస్తూ, అగ్నిలో వేసే ఆహుతులు శబ్దరూపంలో, వాయురూపంలో మనం ఎవరిని ఉద్దేశించి పూజిస్తామో వారికి చేరుకుని వారి అనుగ్రహం కలగడానికి దోహదమవుతాయి. పురాతన కాలం నుంచి యజ్ఞయాగాదులకు అంతటి పవిత్రమైన విశిష్టత ఉంది.

'యజ్ఞం' మూడు విషయాలు ప్రధానం. మొదటిది – **'ఇజ్యతే, హవి; వీయతే అత్ర'** అంటే దేవతలకు ఇక్కడ హవిస్సు అర్పించబడుతుంది. రెండవది– **యజ్ఞతే- దేవాన్ పూజయతి.** అంటే దేవతలను పూజిస్తాం కావున అది యజ్ఞం. మూడవది– **ఇజ్యతే, కర్మఫలేన సంగమయతి** అనగా యజమానిని కర్మ ఫలంతో కలిపే కర్మే యజ్ఞం. యజ్ఞం దేవ పూజ్యము, హోమ కర్మ; ఫలప్రదమగు కర్మ తదితరమైన అర్థాల్లో అన్వయింపబడింది. యజ్ఞం అనే ఈ కర్మను తొలుత ప్రజాపతి దేవతల చేత ఒక నిర్దిష్టమైన పద్ధతిని అనుసరించి చేయించాడు.

**యజ్ఞం అనే కర్మ స్వర్గ- మర్త్య లోకాలను కలిపే అను సంధాన సూత్రం. మానవునిలో త్యాగ, ఉదార భావాలను సృజిస్తూ మనుషులను స్వర్గాది దివ్యలోకాలవైపు ఆకర్షించి మానవాళిని ఉద్ధరించడం కోసం ప్రజాపతి ఏర్పరచిన విధానం యజ్ఞం. దేవతలందరికీ ఏదైనా వస్తువుని చేర్చాలని మనం భావించి నట్లయితే, అగ్నిని రాజిల్లచేసి ఆ దేవుణ్ణి పేరు పెట్టి సంబోధిస్తూ 'ఈ అగ్నిలో ద్రవ్యాన్ని వ్రేస్తున్నా గహించు దేవా!' అని మంత్రాన్ని చదివిన మరు క్షణంలోనే ఆ ద్రవ్యాన్ని ఆ దైవానికి సమర్పించే బాధ్యతకల పరమ ధర్మాత్ముడు అగ్నిదేవుడు. అంటే యజ్ఞం త్యాగ భావంతో కూడింది. త్యాగం వల్లనే సామాజిక వికాసం కలుగు తుంది. సృష్టి యావత్తూ ఈ త్యాగం మీదనే ఆధారపడి ఉంది. త్యాగమనే యజ్ఞాన్ని అవిచ్ఛిన్నంగా నిర్వహించిన నాడే మానవాళి మంచితనం గుభాళిస్తుంది. మంచి కలుగుతుంది.**

మానవాళిని ఉద్ధరించడం కోసం ప్రజాపతి ఏర్పరచిన విధానమూ, ప్రకృతి సృజన శక్తియే యజ్ఞం కాబట్టి యజ్ఞానికి, సృష్టికర్త అయిన ప్రజాపతికి ఏ విధమైన భేదమూ లేదు. శతపథ బ్రాహ్మణ్యం ప్రజాపతియే యజ్ఞమని పలు చోట్ల పేర్కొన్నది యజ్ఞానికి పర్యాయపదాలు: అధ్వర్యం, ఇజ్య, ఇష్టి, క్రతువు, మఖం, మేధం, యాగం, హవనం, ఋతం, సత్యము అనే పర్యాయపదాలున్నాయి.

హవిస్సు అంటే దేవతలను ఉద్దేశించి త్యాగం చేసే ద్రవ్యం. హవిస్సులను బట్టి యజ్ఞాన్ని మూడు విధాలుగా విభజించారు. 1. ఇష్టి. 2. పశుబంధం 3.సోమయాగం (సోమలతరసం). యజ్ఞం మూడు రకాలు: 1.నిత్య (ప్రతి దినం చేసే హోమం) 2. నైమిత్తికం (కొన్ని సందర్భాలలో చేసే యాగం) 3. కామ్యం (ప్రతిఫలాన్ని ఆశించి చేసే యాగం) ప్రసిద్ధిని బట్టి యజ్ఞాన్ని 1.ప్రకృతి 2. వికృతి యనె రెండు విధాలుగా విభజించవచ్చు. ఉపాదన కారణమైనది ప్రకృతి యాగం. ప్రకృతిని అనుసరించి చేసే యాగాలు వికృతులు. వాజపేయం, రాజసూయం మొదలైనవి సోమయాగం యొక్క వికృతులు, యజ్ఞ సమర్పణకు పవిత్రాగ్నులు అవసరం. అవి అహవనీయం, గార్హపత్యం, దక్షిణాగ్ని.

యజమానులు అగ్నిలో వేసిన ఆహుతి రసాహరణం కొరకు ఆదిత్యుని చేరుతుంది. ఆదిత్యుని నుండి వృష్టి, వృష్టి వలన అన్నం, అన్నం వలన ప్రాణులు ఏర్పడుతున్నాయని మనస్మృతి తెలుపుతోంది. శ్రీ కృష్ణ పరమాత్మ గీతలో కూడా చెప్పియున్నాడు.

*తల్లి వాత్సల్యంతో స్తన్యాన్ని త్యాగం చేయడం వల్లనే బిడ్డ అభివృద్ధి పొందుతుంది. మబ్బులు నీటిని త్యజించడం వల్లనే పంటలు పండుతున్నాయి. ప్రకృతి అనేక ద్రవ్యాలను మన కోసం త్యాగం చేయడం వల్లనే మనం సకల సౌఖ్యాలను అనుభవిస్తున్నాము. విశ్వసృష్టి స్థితులను హేతుభూతమైన ఈ మహత్తరమైన త్యాగ భావన కేంద్ర బిందువుగా ఉన్న ప్రక్రియ యే 'యజ్ఞం'. అందుచేత సృష్టిని ఈశ్వరుడు సృజించిన తీరు యజ్ఞంలో ప్రతిబింబింపబడుతుంది.*



వేదాలలో వివిధ విధాలైన యజ్ఞాల గురించి వివరాలున్నాయి. ముఖ్యంగా బ్రాహ్మణాల్లో యజ్ఞ విధానాల గురించి మనం విస్తారంగా చూడవచ్చు. భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ ద్రవ యజ్ఞ, ఉపాసనాయజ్ఞ, యోగయజ్ఞ, స్వాధాయ యజ్ఞ, తపోయజ్ఞ, జ్ఞాన యజ్ఞాది వివిధ యజ్ఞాలు ఉన్నాయన్నారు.

యజ్ఞాలను మూడు విభాగాలుగా పరిగణించవచ్చు.

1. ద్రవ్య యజ్ఞాలు, 2. ఉపాసనాయజ్ఞాలు, 3. జ్ఞానయజ్ఞాలు

వైదిక ఋషుల యజ్ఞభావన ద్రవ్య యజ్ఞాలతో ప్రారంభమై క్రమంగా జ్ఞానయజ్ఞంతో పరిసమాప్తమవుతున్నది.

సృష్టిని సృజించు ప్రక్రియ యజ్ఞమైతే తిరిగి ఆ యజ్ఞాన్నే ఎందుకు ఆచరించాలి? అనంత కాలగమనంలో ఉన్న మనం, మన అస్తిత్వములు కూడా యజ్ఞ ఫలితములే!–**ఇజ్యత్ కర్మ ఫలేనా సంగమయతి!**

యజమానిని కర్మ ఫలం చేత సంగమింపజేయునది కర్మ యజ్ఞం.

ఆత్మ సాక్షాత్కారం సృష్టితోను, సృష్టి క్రమంతోను ఏకీభవిస్తూ దోష్కర్మ ప్రభావాలను రూపుమాపుతూ యజ్ఞముతో అనంతాన్ని చేరుకోవటం మానవ జన్మ ముఖ్య ఉద్దేశ్యం. ఆత్మ సాక్షాత్కార రహస్యం. మోహం వైపు మనం ఉన్నంతకాలం మనం అమృత మూర్తులమని వ్యాసభగవానుడు చెప్పాడు. యజ్ఞం త్యజించటంతో కూడింది కాబట్టి ఏ విధమైన యజ్ఞమైనా అది ఆత్మసాక్షాత్కారం కోసమేనని సృష్టమవుతుంది. యజ్ఞంలో అనేకమైన మంత్రాలు, ఋక్కులు, సామలు వినియోగించబడతాయి. యజ్ఞంలో **'ఇదం న మమః'–** ఇది నాది కాదు అని గట్టిగా చెప్పి, హవిస్సును సమర్పించాల్సి ఉంటుంది.

పరమాత్మ సృష్టి శబ్దంతో కూడింది. బ్రహ్మాండ విస్తరణ శబ్ద బ్రహ్మకు ప్రతీక, మూల ప్రకృతి మహాలక్ష్మి ద్వారా జరిగింది. ఈ విశ్వమంతా ఆ తల్లి భ్రామరి శబ్దమయం. శబ్దం సహజమైన శక్తి స్వరూపం. మాత్ర ద్రష్టలైన ఋషులు నిర్దిష్టమైన యజ్ఞాలకు, దేవతలకు అనుబంధాలైన మంత్రాలను దర్శించి ఉన్నారు. సరైన స్వరంతో వాటిని ఉచ్చరిస్తూ, అగ్నికి ఆహుతి ఇవ్వబడుతుంది. శబ్దాలు, అర్థాలు శబ్దార్థాలు తగు రీతి స్పందిస్తూ హవ్యం జరిగే చోట సాక్షాత్ పార్వతీ పరమేశ్వరులు నివాసముంటారని ఋషుల విశ్వాసం. అగ్ని యొక్క అనుగ్రహాన్ని సంపాదించడం ద్వారా యజమాని మనస్సు ఐహిక విషయాల నుండి ఆధ్యాత్మిక విషయాలవైపు పయనిస్తుంది.

**ఓం యజ్ఞపురుషాయ నమః సమస్త సన్మంగళాని భవంతు!**

**శ్లో॥ సహ యజ్ఞాః ప్రజా సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః**
**అనేన ప్రసవిష్యధ్వ మేషస్త్విష్టి కామధుక్॥**

సృష్టి ఆదిలో యజ్ఞములతోనే ప్రజలను సృజించి బ్రహ్మదేవుడిలా అన్నాడు: యజ్ఞము అను ఈ కర్మ మీ సకల కామములను ఈడేర్చు కామధేనువు. ఇది మీ సమస్త కోరికలను నెరవేర్చునుగాక. రుద్రాధ్యాయము 'ఆయుర్య జ్ఞేన కల్పతామ్, ప్రాణోయజ్ఞేన కల్పతామ్ పానో యజ్ఞేన కల్పతామ్...' అని అన్నది.

యజ్ఞంలో రకరకాల దేవతలు, ఆహుతులు యిస్తున్నట్లు, హోమాల్లో మనం చూస్తూ ఉంటాం. సృష్టి యొక్క సృజన పరమాత్మ చేసిందిదే అనే సంకల్పం ఉదయించవచ్చు.

ఋగ్వేదంలో ఉన్న మంత్రాన్ని పరిశీలించండి.

**ఇంద్రం మిత్రం వరుణ మగ్ని మహు రథో దివ్యస్సి సువర్ణో గరుత్మాన్**
**ఏకీం సద్ విప్రా బహుదా వదం త్యగ్నిం యమం మాతరిశ్వాన మాహుః!!**

యజ్ఞంలో అర్పింపబడు ఇంద్ర, మిత్ర, వరుణ, అగ్ని, ఇత్యాదులు వేరు వేరు దేవతలు కారు. ఒకే పరమాత్మ వివిధ దేవతల రూపాలతో అభివ్యక్తమై హవిస్సులు పొంది వివిధ ఫలాలను మనకు అందజేస్తున్నాడు. పరిమితమైన పరిధిలో మనం ఆచరించే ఈ యజ్ఞం అనంతానికి ఏ విధంగా చేరువలో ఉంది అనే ప్రశ్న కలుగ వచ్చు. మన శరీరంలో కనిపించకుండా, వేడి ఎలా ఉన్నదో, వాయువు ఎలా ఉన్నదో మన చుట్టూ అగ్ని ఎలా ఏర్పడుతుందో, అలాగే హోమం ద్వారా మనం సమర్పించు హవిస్సును అగ్ని పరోక్ష ప్రియులైన దేవతలకు సూర్యుని ద్వారా చేరవేస్తున్నాడు అందువలననే అగ్నికి 'హవ్య వాహనుడు' (హవిస్సులో వహించు వాడు) అనే పేరు వచ్చింది. నశ్వరమైన ఈ దేహానికి, అనంతమైన శక్తినిచ్చేది యజ్ఞం. ఫలసిద్ధికి యజ్ఞం చెయ్యమంటారు. ఏవైనా కల్యాణప్రదమైన శభకార్యాలు చేసేటపుడు హోమాలు చేయమంటారు, అనావృష్టి ప్రబలినపుడు హోమాలు చేయ మంటారు. దేవకార్యాలు చేసేటప్పుడు విధిగా హోమం చేయాలి. జాతక కర్మాది దోషాలు కలిగినపుడు ఆయా దేవతలకు హవిస్సునర్పిస్తూ హోమాలు చేయాలంటారు. అనారోగ్యం కలిగినపుడూ, ఆరోగ్య సిద్ధి కొరకు మృత్యుంజయ హోమాల్ని తప్పక చేస్తూ; ఈ శ్లోకాన్ని వెయ్యి ఎనిమిది పర్యాయములు తక్కువ కాకుండా చేయాలి.

**ఓం త్ర్యంబకమ్ యజామహే సుగన్ధిమ్ పుష్టివర్ధనమ్**
**ఉర్వారుక మివ బన్ధనాత్ మృత్యోర్మ క్షీయ మామృతాత్.**

–మార్కండయునికి మృత్యువును తప్పించిన మహాదేవుడవీవు. సుగంధ పరిమళం కలిగి, పుష్టిని కలుగచేసే త్రినేత్రుడా! నిన్ను ప్రార్థిస్తున్నాను! తొడిమి నుంచీ దోసపండు నెలా వేఱు చేస్తున్నావో అలాగే నన్ను మృత్యువును నుంచీ వేఱు చేయుము. అమృత సమానమైన మోక్షమునుండీ విడివడకుందునుగాక–యని మృత్యుంజయుడైన మహదేవుణ్ణి స్తుతించాలి.

**మృత్యుంజయాయ రుద్రాయ నీలకంఠాయ శంభవే!**
**అమృతేశయా, శర్వాయ మహాదేవాయ నమః**

అంటూ మృత్యుంజయుడైన పరమేశ్వరుణ్ణి అనునిత్యమూ ప్రార్థిద్దాం.

ఈ మధ్య నాకు 81వ సంవత్సరం వచ్చిన సందర్భములో నా పిల్లలు నాకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరాలని మృత్యుంజయ హోమం జరిపించారు. హోమంలో వాడే గోఘృతం, ఔషధికమూలికలు, పుష్పములు, కారణంగా వచ్చే ధూపమే సర్వరోగ నివారణమని చెప్పారు. ఋషులేఁవి చెప్పినా జన క్షేమం కోసమే చెబుతారని విశ్వసించాలి.


రాబడిని పెంచే లక్ష్మీ స్వరూపమైన
ధర రూ. 400/- మాత్రమే
**లక్ష్మీ గవ్వలు**
Lakshmi Gavvalu



లక్ష్మీ గవ్వలు లక్ష్మీ స్వరూపం. ఇందులో లక్ష్మీదేవి నివాసమై ఉంటుందని పురాణాలు ఉద్ఘాటిస్తున్నాయి. ఓ తెల్లని వస్త్రానికి పసుపు పూసి అందులో ఈ లక్ష్మీ గవ్వలను మూటగట్టి ఇంట్లో పెట్టుకుని పూజిస్తే కుటుంబ సభ్యుల మధ్య అభిప్రాయ బేధాలు తొలగి ఒకరికొకరు సహాయ సహకారాన్ని అందించుకుంటూ ఆనందంగా జీవితాన్ని గడుపుతారు. రాబడి పెరుగుతుంది. అనారోగ్యం తొలగుతుంది. వ్యాపార స్థలంలో పెట్టుకుంటే వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. పనివాళ్ళు నుండి మీకు ఎటువంటి ఒత్తిళ్ళుండవు. మీరు కోరిన విధంగా మీపై గౌరవ మర్యాదలతో పనిచేస్తారు. ఉద్యోగస్తులు జేబులో పెట్టుకుంటే తోటి ఉద్యోగస్తులనుండి సమస్యలు రావు. ఈ గవ్వలను తాకి ఏ పని మొదలెట్టినా అది విజయవంతమౌతుంది.

డా॥ మల్లంపల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర సామగ్రీ కావల్సినవారు మాకు ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే, పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్ మ్యాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

Estd. 1975 PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM

:09840259871, 04424837505

BAKTHITODAY PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM
Balabharathi Nilayam, Post Box No. 2645, New No. 49
Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024
www.bakthitoday.blogspot.com ; www.indiamart.com/bakthitoday-pavithra

# తీయని తెలుగు సంగతులెన్నో!

నిగమంబులు వేయి చదివిన సుగమంబులు కావు, ముక్తి సుభగవత్వంబులు భాగవత సరళిలో ప్రముఖాంధ్ర పఠింపమాన్యులమనుదిన హృదయంబులకున్!


పంతొమ్మిదేండ్ల మా కృషికి వందేండ్ల క్రితం బాపట్లలో 1913 సం॥మున జరిగిన ఉద్ధృత అత్యుత్తమ ప్రసంగాలు ఊతమిచ్చాయ్.

**తెలుగులకు పెద్ద చరిత్రే ఉన్నది!**

గాయత్రీ మంత్రస్రష్ట విశ్వామిత్ర మహర్షి సంతతిలోనే ఆంధ్రులున్నారనీ కురుక్షేత్ర సంగ్రామంలో వారు కౌరవుల కొమ్ము కాయడంతో శాపానికి గురియై పలుప్రాంతములకు వలస వెళ్ళారని అంటారు. శాపం ఆంధ్రుల కొక వరమైంది. పదులు పదులుగా వలస వెళ్ళి రామాయణ రసగాథను అక్కడక్కడి కుధ్యాలపై చిత్రింపచేయడం, తెలుగు భాషా పదాలను వారి భాషల్లో పొదిగింపచేయడం, వారి భాషాపదాలను మన భాషలో ఒదిగేట్టు చేయడంతో, ఎన్నో దేశాల్లో తెలుగువారి ఉనికికి కారణమైంది. తెలుగు అక్షఋం లేకపోయిననూ తెలుగు సాంప్రదాయం వారి కుక్షిలో నిక్షిప్తమైంది. మెరికల వంటి తెలుగు వారిప్పటికినీ విదేశాల్లో స్థిరజీవతం గుడుపుతున్నారు.

**తీయని తెలుగు సంగతులెన్నో!**

- ప్రపంచంలోనే ఎక్కువ అక్షరమాల కలిగిన ఘన చరిత్రగల భాష... మన తెలుగు భాష!
- దేఁవుడే మెచ్చి తన్ను దర్శింపవచ్చిన కృష్ణరాయల్ను తెలుగులోనే ఒక కావ్యం వ్రాయ మని ఆదేశించిన దేఁవుడు ఆంధ్ర మహావిష్ణువు.
- తెలుగు మాట్లాడే వారి సంఖ్య సుమారు 18 కోట్లని అంచనా! మన దేశంలోనే అత్యధి కులు మాట్లాడుతున్న ముచ్చటైన మూడో భాష!
- ప్రపంచంలోనే అత్యధి కులు మాట్లాడుతున్న భాష కూడా తెలుగు భాష!
- ప్రపంచ భాషల్లో ఎక్కువ ఓనమాలు (అక్షరమాల) ఉన్న భాష తెలుగు భాష!
- తెలుగు భాషకు సుమారు 6 వేల ఏళ్ల పైగల చరిత్ర ఉన్నట్టు చెబుతున్నారు.
- క్రీస్తుపూర్వం 400 నాటి ఓ శాసనం తెలుగు అక్షరాలతో కూడి ఉంది!
- 'త్రిలింగ' అనే మాట తెలుగు పురాణాల ప్రకారం శివుడు కాళేశ్వర, శ్రీశైల, భీమేశ్వర క్షేత్రాలలో మూడు లింగాలుగా వెలసినందున తెలుంగులని, వారే తెలుగువారని అంటారు.
- తెలుగు తల్లి విగ్రహంలోని ఆమె ముఖంలో వెలిగే చిరునవ్వు తెలుగు మహిళల దరహాసానికి గుర్తు. ఎడమ చేతిలోని వరికంకి తెలుగు నేల పచ్చదనంతో సస్యశ్యామలంగా ఉందనే సంకేతం. కుడిచేతిలోని కలశం తెలుగు ప్రజలకు శుభాన్ని ప్రసాదించేది. తెలుగు తల్లి ధరించిన చీర, తెలుగు స్త్రీల చీరకట్టును సాంప్రదాయాన్ని సూచిస్తుంది.
- మన రాష్ట్ర అధికార గేయమైన 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' శంకరం బాడి సుందరాచారి 1942లో విడుదలైన 'దీనబంధు' సినిమా కోసం రాశారని, ఈ పాటను తెలుగుల అందాల రాశి టంగుటూరి సూర్యకుమారి ఆలపించా రన్నది సత్యం. ప్రధమ ప్రపంచ తెలుగు మహాసభలో టంగు టూరి సూర్యకుమారి 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' ప్రార్థనగా పాడారు. మన భాషలో ఎక్కువ పదాలు అచ్చులతోనే అంత మవుతాయి. ఇటాలియన్ భాష కూడా ఇదే విధంగా ఉంటుంది కాబట్టే తెలుగును **ఇటాలియన్ ఆఫ్ ది ఈస్టు** అన్నారు.
- అవధాన ప్రక్రియకు పద్యం ప్రవేశపెట్టింది మన తెలుగువారే!



సి.నా.రే.

## ఇతివృత్త గీతం

సాకి:
కదలి అంచులు దాటి కదిలింది తెలుగు
ఎదల బోతులు మీటి ఎగిసింది తెలుగు
ఆ తెలుగు తల్లికి జేజేలు ఆ వెలుగు వెల్లువకు జోహార్లు

పల్లవి
మా తెలుగు తల్లికి జేజేలు
ఆ వెలుగు వెల్లువకు జోహార్లు
చరణం:
ఏ భాష చెణుకైన ఏ యాస చినుకైన
తనలోన కలుపుకుని తరలింది తెలుగు
ఒదిగొదిగి పోతున్న ఒరవల్లలో సాగి
హుమ్మంటు వేమనగ ఉరిమింది తెలుగు ॥కదలి॥
అభినయానికి హృదయమర్పించుకుని కూచి
పూడియే నాడిగా ఆడింది తెలుగు!
సంగీతమే జీవ సంపుటిగ త్యాగయ్య
ప్రతి పదంలో కరిగి పాడింది తెలుగు!
స్వాతంత్ర్య సమరాన స్వచ్ఛంద గడులీన
ఉగ్రనేత్రం తెరచి ఉరికింది తెలుగు
శాంతి కపోతమై క్రాంతి జలపాతమై
నిత్య పర్థిష్ణువై నిలిచింది తెలుగు

స్వరకల్పన: సాలూరు కోటి, సాలూరు వాసూరావు
ఆలపించినవారు : ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం

## శ్రీ పదార్చన (పాట)

– యస్.మునిసుందరం, తిరుపతి

*ఈ వెన్నెలా రేయి ఒక్కతవే వచ్చావు*
*నీతోడు ఎక్కడే అలమేలుమంగా!*
*దిగులు ఎదతో నీవు ఎలానే చూశేవు*
*నీ తోడు ఏడనే అలమేలుమంగా!!*
*రావినీడలలోన నిలుచుండిపోయేవు*
*కులుకులా నీమగడు కానరాదేననా!!*
*మల్లెపందిరి చూసి నీలో మురిసేవు*
*మల్లె మనసువోడు నిన్ను మరచేడనా!!*
*మొగిలివాసనలు తగిలి మురిపాలు పోయేవు*
*జాలకన్నులు పరచి జాడలే వెదికేవు!!*
*చుక్కల కాంతుని మక్కువతొ చూసేవు*
*ఎడనే నీ జోడు ఎడనే మంగా!!*
*మన్నులో మిన్నులో పూవులో తావిలో*
*ఏడనీ చెప్పేది అంతటా నీ వోడో! ॥*




## భారతీయులు ప్రతిభాశాలురై ఉండీ సమూహంలో ఇమడలేని సంకుచిత మనస్కులు! విదేశాల్లో తమ ప్రతిభ, నిపుణత, చూపించినట్టు స్వదేశంలో చాటుకోలేకపోతున్నారు!!

**భా**రతదేశంలో ఉన్న ప్రతిభాశాలురు మరోదేశంలో లేరు. మన శాస్త్రవేత్తలనూ, పండితులనూ గౌరవించుకునే స్వభావం మనలో లేదు. కులాల ప్రతిభావత అనండి, ప్రాంతాల అమానత అనండి, వ్యక్తుల అసూయతా, ద్వేషాలు అనండి ఏమైనా అనండి వారి ఎదుగుల విఘాతానికి వారే కారణమవుతున్నారు.

**మ**న దేశానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అమెరికాలోని ఓ కంపెనీలోని ఓ శాఖా పనిని చేయడానికి వెళ్ళారు. అమెరికా కంపెనీ అధికారి ఆ ముగ్గుర్నీ మెచ్చి- ఆ శాఖ పనిని యిచ్చి ముగ్గుర్నీ కలిసి చేయమన్నాడు. అప్పటికి ఆ ముగ్గురూ కలిసి చేయడానికి అంగీకరించారు. మరునాటి ఉదయమే ఆ ముగ్గురూ వేర్వేరుగా ఆ అధికారికి ఫోను చేసి – అయ్యా ఆ శాఖాపనిని తనొక్కనికే అప్పగించమని, తనొక్కడే చేయగలను' అంటూ ఫోనులో చెప్పాడు. అలాగే మిగిలిన ఇద్దరూ ఫోన్ చేశారు. ఆ అధికారి ఆశ్చర్యపోయి, ఆ ముగ్గురిలో ఎవరికీ ఆ పనిని యివ్వకుండా, మరో ముగ్గురున్న కూటమికి ఇచ్చి చేయించుకున్నాడు.

భారతీయులకు అనన్యమైన ప్రతిభ ఉంది. కానీ సామూహికంగా యిమడలేని సంకుచిత భావం, అసూయా స్వభావం ఉన్నది. దానితో నైపుణ్యాన్ని చూపలేక పోతూన్నారు. పుణ్యాన్ని చూపలేకపోతూన్నారు. నైరాస్యానికి గురవుతన్నారన్నాడు. 84 కోట్ల జీవరాశుల్లో జ్ఞానాన్వేషణ చేయగల శక్తిమంతుడు ఒక్కమనిషేనని, భగవంతుడు భావించి ఉన్నత స్థానంలో నిలబెట్టాడు. అందుకే మనస్మృతిలో:

**శ్రద్ధ వానశ్శుభాం విద్యాం ఆదదీత అవరాదపి**
**అంత్యాదపి పరం ధర్మ స్త్రీ రత్నం దుష్కులాదపి.**

– ఎంత తక్కువ వాడని ముద్రవేసిన వ్యక్తి నుంచయినా మంచి ఆలోచనలను మనం పొందగలం. ఆదర్శనీయమైనవయినపుడు వాటికి ముఖ్యత్వమీయాల్సి వుంటుంది. రత్నం లాంటి అమ్మాయి తక్కువ (లేమి) కుటుంబంలో ఉన్ననూ, ఆదరిస్తూ జీవితంలో అర్థభాగినిగా ఆహ్వానించవలెను. ఇందువలన సమాజం ముందడుగువేసి శుభాపరిణామానికి మార్గదర్శనమవుతుంది. విశాలదృక్పథం కలిగి అంతరాల అడ్డుగోడలు తొలగించుకుపోయిననాడు భవిష్యత్పరిణామాలను ముందే ఊహించాడన్న సత్యం విశదమవుతుంది.

### కలసి పనిచేయం-కర్రపెత్తనం చేయాలనుకుంటాం.

**మ**నిషిలో సంకుచితత్వం సమాజంపై బడి, సమాజం, దేశం కుంటినడక నడుస్తున్నాయ్. ఆమడ దూరంలో కూడా అభివృద్ధిని చూడకపోగా కుంటుపరచడం ఆంధ్రరాష్ట్రంలోనే చూస్తున్నాం. పూర్వపు ఔన్నత్యంగానీ, పూర్వుల త్యాగమయ భావంగానీ, సత్యగుణశీలం గానీ మచ్చుకైనా కనిపించడం లేదు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలకూ, ప్రతిపక్షాలపై ప్రభుత్వానికీ విశ్వాసం లేదు. తత్కారణంగా ప్రజలు నలిగిపోతున్నారు. **రేపటి రోజు కల, శూన్యం** అంటున్నారు. దేశ వనరులను నాశనం చేస్తున్న వీరు నాయకులా?